తమచుట్టూ తిప్పుకునేవారు తిరిగేవారూ మనుషులేఅని ఆలోచించరు - అలాటివారిని యెదు
ర్కొన డానికే కుక్క కాటుకు చెప్పుదెబ్బను సజెస్ట్‌చేసి వుంటారు


కుక్క—

తెల్లగానే వున్నప్పటికీ, ఎర్రగా చూస్తున్న కుక్క, అందంగానే వున్నప్పటికీ, భయంకరంగాను వున్న కుక్క—

ఆ కుక్కని గేటుదగ్గర నిలబడి చూసేప్పటికి శేషగిరికి ఒక్క క్షణం ఒళ్ళు జలదరించింది. ఏంచేయాలో తోచక గేటుకివున్న 'బివేర్ ఆఫ్ డాగ్' బోర్డు చూస్తూ నిల్చున్నాడతను.

శేషగిరికి కుక్కలంటే భయం.

కలవారి కుక్కలు వారికే విశ్వాసంగా వుంటాయి గాని, వారి యిళ్ళకు వచ్చే బీద వాళ్ళకు విశ్వాసంగా వుండవు. అలాంటి వారి నుంచి "రక్షణ" కోసం చేసే పనుల్లో






కుక్కల్ని పెంచడం ఒక చిన్న పద్ధతి అని శేషగిరికి తెలుసు.

భయపడుతూ గేటు మీద చేయివేశాడు.

గేటు "కిర్రు" మన్నది.

కుక్క "భౌవ్" మంది.

అయినా శేషగిరికి తప్పదు. ఎదురుగా కుక్కేకాదు. పులివచ్చినిల్చున్నా శేషగిరికి ఆ యింటి యజమాని రాజమౌళిగారిని కలుసుకోక తప్పదు. కుక్క అరుపుకి రాజమౌళిగారు పులిలా యింట్లోంచి బయటకు వచ్చి నిల్చున్నారు.

చలికాలం వుదయపు ఎండ మొహం మీద పడుతూవుంటే, రాజమౌళిగారు నోటో పైపుతీసి గేటుమీదుగా చూసేరు.

శేషగిరిని చూసి ఆయన "హూ ఈజ్ ఇట్" అంటూ ప్రశ్నించేరు.

ఆయనకి ఇంగ్లీషు భాషంటే అమితమైన ప్రేమ. వ్యాపారాలు అభివృద్ధి కావటానికి ఇంగ్లీషు భాష చాలా అవసరం-అని ఆయన చాలా కాలం క్రిందటె గుర్తించగలిగేడు. వ్యాపారం అంటే ఆయనకి యిష్టం. కాబట్టి ఇంగ్లీషు మీద యిష్టం పెంచుకున్నారు. అప్పటి నుంచీ కూడా ఆయన ఇంగ్లీషు వచ్చిన వాళ్ళ ముందు ఆ భాషలో తప్ప మాట్లాడరు. ఇంగ్లీషు రానివాళ్ళతో సాధ్యమైనంత వరకు అసలు మాట్లాడరు. కాని ఆయనకి గుమాస్తాలు,మధ్యతరగతివాళ్ళు ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడగలగడం యిష్టంలేదు. అందుచేత వాళ్ళతో తెలుగులోనే మాట్లాడతారు.

గేటుతీసి లోపలికి వస్తున్న శేషగిరి మీదకు వెళ్తున్న కుక్కని "కష్మియర్ టైగర్" అంటూనే పిలిచేరు.

శేషగిరి భయపడుతూ చెప్పేడు "నేను ఆదిశేషయ్యగారి అబ్బాయినండీ. టాగూర్ ఎంటర్‌ప్రైజెస్‌లో జాబ్ ఖాళీగా వుందని తెలిసి మీ గురించి వచ్చేను."

"అవునోయ్. నీ పేరు శేషగిరికదూ. మీ నాన్నపోయేక కలవనే లేదు. ఏం చదివేవు?"

"బి. ఏ. పాసయ్యానండీ. వుద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నాను. మీరు సహాయంచేస్తే...." అసంపూర్తి వాక్యంతో ముగించేడు శేషగిరి.

రాజమౌళిగారు ఆలోచనలో పడ్డారు. "ది మౌళి ఎక్స్‌పోర్టింగ్ అండ్ యింపోర్టింగ్ కంపెనీ" అధిపతి ఆలోచించకుండా అడుగు వెయ్యరు. ఆలోచించకుండా అడుగులు వేస్తే ఆయన అడుగునే వుండిపోయేవారు.

కుక్క. యజమాని కాళ్ళ దగ్గర కూర్చుని కళ్ళు మూస్తూ. అంతలోనే కొంచ మునిగినట్టు తెరుస్తూ. శేషగిరినే చూస్తోంది. అనుమానంగానూ. అంచనా కట్టూనూ చూస్తోంది.

శేషగిరి కుక్కపైపు చూడటానికి భయపడి ఆలోచనలో పడ్డాడు.

"ఈ వుద్యోగం నాకిప్పిస్తారు అనుకునేడు."

"ఈ వుద్యోగం నాకే యిప్పిస్తే!" నవ్వటం మానేసిన పెదాలమీదకు నవ్వు రాబోయి. పడిపోయిన కెరటంలా విరిగిపోయింది. ఆలోచనఆపి కుక్కని చూసేడు. అరవని కరవని కుక్కలా కనిపించింది.

"అరవని కరవని కుక్క లెక్కడా వుండవు" ఎక్కడో చదివిన గుర్తుందతనికి

రాజమౌళిగారినోసారి చూసేడు. కుక్కలతోపాటు కుక్కల్ని పెంచేవాళ్ళన్నా శేషగిరికి భయం. కారణం అతనికే తెలీదు.

రాజమౌళిగారి తల వెండిలా వుంది. ఆయన శరీరం బంగారంలా వుంది.

ఆయన్ని చూడగానే వెండి. బంగారాల మనిషని తెలుస్తుంది.

రాజమౌళిగారు "మీట్ మి టుమారో. ఐ విల్ లుక్ యిన్టు యిట్" అని నోట్లో పైపు పెట్టేరు.

శేషగిరి ముళ్ళ మీద నుంచి లేచివచ్చినట్లుగా. బయటపడి పీలయ్యేడు. అతనిలో చాలా కాలానికి ఆశ చిగిర్చి హాయి గొలిపింది. ప్రస్తుత బాధల్ని కాసేపు మరచిపోయి రేపటి గురించి ఆలోచిస్తూ యింటి దారి పటేడు.

* * *

ఆది శేషయ్య మౌళి అండ్ కంపెనీ పెట్టినప్పట్నించీ. అంటే ముప్ఫయ్యేళ్ళ

1980 ఫిబ్రవరి 23, 24 తేదీలలో

6వ తరగతి లోనికి ప్రవేశ పరీక్షలు జరుగును

సైనిక స్కూలు; కోరుకొండ (A P.)

బాలుర వయస్సు 1980 జూలై 1వ తేదీ నాటికి 10-12 సం॥ల మధ్య నుండవలెను. డిఫెన్సులోని. ఎక్సు సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.

కోరుకొండ సైనిక స్కూలుతో సమానంగా ప్రారంభించి చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షకు ఇంగ్లీషు. తెలుగు మీడియంలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యాసంస్థ.

ఫోన్ : 22084

శ్రీ విద్యా విహార్

"ఆదర్శ గురుకుల విద్యాసంస్థ"

లలితానంద నగర్, రింగురోడ్డు, గుంటూరు-6.

ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనం. ఇంకనూ ఇతర కోర్సులు, నర్సరీ నుండి మెట్రిక్ వరకు కలవు.

SAVITA

పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాత

మీరు మెచ్చే పుస్తకాలు...

జీవన స్వప్నం – చివుకుల పురుషోత్తం ........ 12-00
అదిగో పులి – మల్లాది వెంకట కృష్ణమూర్తి ... .... 9-00
జీవన పోరాటంలో ఆశల ఆరాటం – P.V.R. శివకుమార్ 10-00
ప్రేమించడం ఎందుకు? – విమలారామం, రామచంద్రరావు 10-00

భారతదేశంలోనే కాదు ప్రపంచం మొత్తంలో,
లక్షల లక్షల కాపీలు అమ్మిన ఉత్తమ నవలల కుటుంబం...
పాతకెరటాలు – మాలతీ చందూర్ ........ 12-00

సీతాచరితం (రామాయణ కథ – విమర్శ) దాశరథి రంగాచార్య... 18-00
దృష్టి – ఎన్. ఆర్. నంది ........................ 10-00
[illegible] – ఎన్. ఆర్. నంది ........................ 10-00
రెక్కలు – చుక్కలు – మాలతీ చందూర్........... 10-00
చంపకం – చెదపురుగులు – మాలతీ చందూర్ 7-00
రేణుకాదేవి ఆత్మకథ – మాలతీ చందూర్........ 7-00
ప్రేమే కావాలి – విమలారామం ................ 7-00

నవయుగ బుక్ సెంటర్ ఏలూరురోడ్, విజయవాడ-2.

పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకెరటాలు - పాతకె

పాస్ కండి!
పోస్టల్ కోచింగ్ ద్వారా

S. S. C. ఫెయిలయినవారు ఇంటర్ ఫైనల్ 1980 పరీక్షలకు అర్హులు. 1975లో SSC లేదా 1977లో Inter పాసైనవారు B. A. B.Com final 1980 పరీక్షలకు అర్హులు. డిగ్రీ పాసయినవారు B.Ed/M.A final పరీక్షలకు అర్హులు. ప్రవేశాలకు ఆఖరు తేదీ 20-12-79. ప్రతి ప్రాస్పెక్టస్‌కు రూ. 5/- M.O. చేయండి.

**Usha Evening College** (Regd)
Up Stairs of Jupiter
Rolling Shutters Co.
Bakaram Road, Musheerabad.
HYDERABAD-48
(H O : T.Nagar, MADRAS-17)

Rainbow Ads

మ్యాజిక్ బుక్ : అను మహా గారడిజాల రహస్యం. తంత్ర విద్యలు ఆశ్చర్యపడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది. నేర్చుకొన వచ్చును? పోస్టు ఖర్చుతో రూ. 5-00. కుట్టు పని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును చిత్రపటములతో పోస్టు ఖర్చుతో రూ. 7-00. వర్తక రహస్యములు : స్నో, సిరా దినుసులు, అగరవత్తులు, పళ్ళపొడి, హేరాయిలు, అత్తరు చేయు రహస్యాలు వున్నాయి పోస్టు ఖర్చుతో రూ. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రూ. 5-00.

SRI DEVI BOOK DEPOT
No-5, Ratna Mudali Street,
Madras-1.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం, తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri Sarai (Gaya)



తమ సప్తమ వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక సంస్థ "కళాసాగర్" కళాప్రపూర్ణ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావును, ఘనంగా సన్మానించిన దృశ్యం.

అందులోనె గుమాస్తాగా పనిచేసేడు. కుక్కలా విశ్వాసంగా పనిచేసేడు. కానిప్పుడు మరో లోకంలో వుండిపోయేడు. ఆతనితోపాటు అతనికి వచ్చే జీతం కూడా పోయింది. పెళ్ళికాని ముగ్గురాడపిల్లలూ. వుద్యోగం లేని కొడుకూ. ఎప్పుడూ రోగంతో తీసుకునే వెళ్ళాం ఎలా బ్రతకాలో దారి చూపించకుండానే చనిపోయేడు. తండ్రి పోయిన నాలుగేళ్ళనించీ వుద్యోగం కోసం శేషగిరి తిరగని చోటులేదు. వెళ్ళని యింటర్వ్యూ లేదు.

తండ్రి చేత అన్ని సంవత్సరాలు గుమాస్తా జీతంయిచ్చి వెట్టిచాకిరి చేయించుకుని లక్షల్లో వ్యాపారాన్ని పెంచిన రాజమౌళి తమని అలా వదిలేయటం అన్యాయమనిగాని, ఆయన విశ్వాసంలేని కుక్కలా ప్రవర్తించేడని కాని శేషగిరి యెందుకనో ఆలోచించలేకపోయేడు.

* * *

మరునటి రోజు వుదయం తొమ్మిది గంటలకి శేషగిరి "బివేర్ ఆఫ్ డాగ్" బోర్డు ముందు నిలబడి కుక్క కోసం చూసేడు. రాజమౌళిగారు తోటలో చెట్ల మధ్య కుర్చీలో కూర్చుని పేపరు చూస్తూ కనిపించేరు.

శేషగిరి ఆయనకెదురుగా వెళ్ళి నిల్చుని చిన్నగా దగ్గేడు.

రాజమౌళిగారు "రావోయ్" అంటూ కుర్చీ చూపించి పేపరు చదవటం పూర్తి చేసేరు. కుక్క లోపలినుంచి వచ్చి శేషగిరి చుట్టూ తోకాడిస్తూ తిరిగి కూర్చుంది.

రాజమౌళిగారు "ఒరే అప్పన్నా" అంటూ పిలిచి ఎవరూ రాకపోవటంతో 'చూడవోయ్! అలా సెంటరువరకూ వెళ్ళి కరోనా చుట్టలు పట్టుకురా' అంటూ పదిరూపాయల నోటిచ్చేరు.

పెద్దవాళ్ళు చిన్నవాళ్ళతో దయగానూ, మంచిగానూ వుండినీ, మొహమాట పెట్టినీ పనులు చేయించుకోగలరు పెద్దవాళ్ళు తమ పనులు చిన్నవాళ్ళ కప్పగించటం వాళ్ళు గౌరవంగానే భావిస్తారు. శేషగిరి అందుచేత మోడస్టీ ఫీలయ్యేడు. చుట్టలు తెచ్చి యిచ్చేడు.

"నీ విషయం ఆలోచించానోయ్! టాగోర్ కలకత్తా వెళ్ళాడట. ఎప్పుడొస్తాడో తెలీదు. ఈలోగా నువ్వు కనపడుతూవుండు."

రాజమౌళిగారు కనపడుతూ వుండు అనటంతో శేషగిరి రోజూ ఆయన వద్దకు వెళ్తున్నాడు.

ఒక రోజు –

"నో మమీ ఐ షుడ్ గో" తియ్యని కంఠం వినిపించింది లోపల నుంచి.

"నో బేబీ ది డాక్టర్ సెడ్ యు మస్ట్ టేక్ రెస్ట్" మరో స్త్రీ కంఠం వినిపించింది.

మొదటిది రాజమౌళిగారి కూతురుది. రెండవ కంఠం ఆయన భార్యది. అర్థం చేసుకున్నాడు శేషగిరి.

"మై ఫ్రెండ్స్ విల్ బి వెయిటింగ్ ఫర్ మి మమ్మీ" ఏమైనాసరే పోవాలి అనే పట్టుదల ధ్వనించిందా మాటల్లో.

రాజమౌళిగారు లోపలికి వెళ్ళివచ్చి "చూడవోయ్ మిస్టర్ గిరీ! అమ్మాయి ఫ్రెండ్స్‌తో పిక్‌నిక్ వెళ్ళాలంటున్నది. జబ్బు చేసి ఎక్కడికీ కదలవద్దని డాక్టరు చెప్పేడు. నువ్వు అమ్మాయితో వెళ్ళి జాగ్రత్తగా తీసుకురా" అని చెప్పేరు.

* * *

శేషగిరి ఆమెతోపాటు మొదటిసారి కారులో కూర్చున్నాడు అతనికళ్ళు అతని వయసువే కాబట్టి ఓసారి యెత్తు పల్లాల మీదుగా ప్రసరించింది చూపు

"ఛీ! ఛీ! తప్పు" ఘోరమైన ద్రోహం చేస్తున్నట్లుగా ఫీలయ్యి. మనసులో చివాట్లు వేసుకుని. అప్పుడు మామూలుగా చూసేడతను. ఆమె పదహారేళ్ళ వయసుది. బెల్ బాటమ్ పాంటూ. ఫుల్ హాండ్స్ షర్టూ. కళ్ళకుజోడూ జుట్టు మొహంమీద పడకుండా కటిన రిబ్బనూ — అతనికి హఠాత్తుగా ఏదో యింగ్లీషు సినిమాలో చూసిన అరేబియన్ రేస్‌హార్సు గుర్తొచ్చి చూడటం మానేసేడు.

ఆమె అతన్నసలు చూడనే లేదు. ప్రక్కన ఒక వ్యక్తి వున్నాడనే గుర్తింపు కూడా లేదు ఆమె ఏ వస్తువునీ ప్రత్యేకంగా చూడదు. దేనిమీదకూడా దృష్టి నిలపకుండా అర క్షణంలో అరవై వస్తువులను చూస్తుంది. రాజమౌళిగారు వెండి బంగారాలని గుర్తిస్తే ఆమె డైమండ్స్‌నీ. రూబీస్‌నీ గుర్తుతెస్తుంది

ముడసరలోయి వెళ్ళేప్పటికి ఆమె ఫ్రెండ్స్ మిస్ మణిప్రభసిన్హా మిస్ జకియాబేగం, మిస్ సుచిత్రానాయర్, మిస్ కల్పనావరంజపేయి, మిస్ సుసాన్‌ధామస్, మిస్ శాంతిరాజు యెదురుచూస్తూ కూర్చున్నారు.

డ్రైవర్‌తోపాటు కారులోనుంచి పండ్లబుట్టా. కారియర్లూ చేరవేసి దూరంగా చెట్లకేసి నడిచేడు శేషగిరి.

"హూ ఈజ్ హి" ఎవరో అడిగేరు బేబీని ఆమె పేరు అంతే తెలుసతనికి.

"డోన్ నో" సమాధానం.

శేషగిరి ఆ మాటలు విన్నాక "ఎవర్ని? నేనెవర్ని"? అని ప్రశ్నించుకున్నాడు మొదటిసారి

"శేషగిరిని" అనుకుని "గుర్తింపులేని మనిషిని అని కూడా అనుకునేడతను. తండ్రి పేరులోను. తనపేరులోను 'శేష' పదం ఎందుకుందో అర్థం కాదతనికి. అదో వెక్కిరింతలాకూడా అనిపించింది. శేష


## అరబ్ దేశాలలో ఉద్యోగం

అచ్చితమైన పద్ధతి, ప్రభుత్వ నిబంధనలు మరియు ఖాళీలు తెలుసుకునే విధానం మీకు తెలిసినట్లయితే గల్ఫ్ దేశాలలో నేరుగా ఉద్యోగంను మీరు పొందవచ్చు. స్త్రీలు / పురుషులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ పనివార్లగా నెలకు మూడునుంచి పన్నెండు వేల రూపాయలవరకు జీతంపై ఉద్యోగావకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల చాలామంది నేరుగా ఉద్యోగాలు పొందారు పూర్తి సమాచారం మరియు 800 విదేశీసంస్థల యొక్క చిరునామాలు మరియు 100 మంది రిక్రూటింగ్ ఏజెంట్ల చిరునామాలు గల గైడు కొరకు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే స్వంత చిరునామాగల కవరుతో మాకు వ్రాయండి.

GLOBE SERVICE INFORMATION CENTRE (REGD) (411/14)
WZ. H/24. New Mahabir Nagar. NEW DELHI-110 018.

## ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం. వ్యాపారం షాపులు. భూములు, థియేటర్లు. లిమిటెడ్ కంపెనీలు. పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS)
F-15 "EVEREST" 7th Floor. Near Famous cine laboratory,
Tardeo Road. BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

## శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము

(Regd by Govt of A P)
Flat No. 9, M.I.G.H.. University Main Road,
Near S. V. E S. College Vidyanagar. Hyderabad-500 044

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారిచే గుర్తింపబడిన Agriculture Lower Grade మరియు Higher Grade పరీక్షలకు పై శిక్షణా కేంద్రంలో విద్యార్థినీ, విద్యార్థులకు 5 మాసముల శిక్షణ ఇవ్వబడును Board of Technical Education వారిచే June 1980లో పరీక్షలు ఆంధ్రప్రదేశ్‌లో 40 సెంటర్లలో నిర్వహించబడును

విద్యార్హతలు : 7వ తరగతి pass or S S.C. Inter, Degree pass or fail అయినవారు Lower Grade కు Lower pass అయినవారు Higher Grade కు అర్హులు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలు కలవు


విద్యా విధానము : Postal Coaching మరియు Regular Coaching (రెండు బ్యాచ్‌లు) కలవు Postal Students కు పుస్తకములు మరియు Notes పంపబడును

Stiphend : రెగ్యులర్ విద్యార్థులకు General Catagery వారికి Rs. 100/-. B.C వారికి Rs. 175/-, S.C, S T లకు Rs 150/- Stiphend ఇవ్వబడును.

పరీక్ష పాస్ అయిన పిదప Techinical Education వారిచే ఇవ్వబడు Memorandam మరియు Certificate లను పొందవచ్చును వీని ద్వారా Feld Man. Field Asstగా చక్కెర కంపెనీలు. సమితి ఆఫీసులు. బ్యాంకులు తదితర సంస్థలలో Rs. 100/- జీతంగల ఉద్యోగంలు పొందవచ్చును

Application form మరియు ఇతర వివరములకు 15 రోజుల లోపుగా రు 3/-లు స్వయముగా లేదా M O ద్వారా చెల్లించి పై చిరునామా ద్వారా పొందవచ్చును.

ప్రిన్సిపాల్.




గిరినిచూస్తే ఎవరికీ కంచు. యి త్తడికంటె ఎక్కువ లక్షణాలు కనిపించవు.

డ్రైవర్ తెచ్చిన భోజనం తిని సాయంత్రం వరకూ వుండి సామాన్లన్నీ సర్ది కారులోపెటి ఆమెతోపాటు బయలుదేరేడు.

బంగళాముందు రాజమౌళిగారు "రేపో సారి కలవ్వోయ్" అంటూ వంపించేరు.

* * *

ప్రతి రేపు కూడా వెళ్తూనే వున్నాడు శేషగిరి. ఒక రోజు "మావాడితో బజారుకి షాపింగ్‌కి వెళ్ళిరావోయ్" అని వంపించేరు. ఆ 'మావాడు' రాజమౌళిగారి కుమారుడు. అతన్ని చూస్తే ప్లాటినమ్‌నీ, రేడియమ్‌నీ చూడనక్కర్లేదు. బండెడు సరుకులూ మోసేడు.

మరొక రోజు "అమ్మగారిని గుడికి తీసి కెళ్ళిరావోయ్" అని పురమాయించేరు.

"అమ్మ"గారు రాజమౌళిగారి భార్య ఆమె బరువైన కరెన్సీనోట్ల కట్టని గుర్తు తెస్తుంది.

అలా శేషగిరి రాజమౌళిగారింట్లో చాలా చిన్న పనులనుంచి చేసేడు. వాళ్ళ మ్మాయికి ఐస్‌క్రీమ్ తినాలనిపిస్తే తెచ్చేడు. వాళ్ళబ్బాయికి సిగరెట్లు తెచ్చేడు. వాళ్ళ కుక్కకి, బిస్కట్లు తెచ్చేడు. అసలు వుద్యోగంమాట యెలావున్నా అదే వుద్యోగమైపోయింది. రాజమౌళిగారిచ్చే జీతం అతని ఆశ చావకుండా చూడటం. టాగూర్ కొన్నిరోజులు కలకత్తాలో వున్నాడన్నాడు. కొన్నిరోజుల తరువాత "రేపు టాగూర్‌తో మాట్లాడతానన్నాడు. ఆ తరువాత టాగూర్ చూస్తానన్నాడోయ్" అన్నాడు.

శేషగిరి చాలాకాలం ఆశతో కడుపు నింపేడు. కాని శేషగిరికి ఆ రోజు జ్ఞానోదయమయింది మనిషికి జీవితంలో ఒకానొక క్షణంలో కొన్ని సత్యాలు తెలుస్తాయి బుద్ధుడికి బోధిచెట్టుక్రింద జ్ఞానోదయమైతే, శేషగిరికి మిట్టమధ్యాహ్నపు ఎండలో కాలే కడుపుతో రాజమౌళిగారింటి నుంచి వస్తూంటే తెలిసింది. "ఈ వుద్యోగం నీకిప్పించలేను" అని గాని "నీ కిప్పించను" అని గాని రాజమౌళిగారు చెప్పేస్తే బావుండుననిపించింది.

* * *

అతనికి యింటికి వెళ్ళాలనిపించలేదు. కొనవూపిరితో వుండే తల్లి, కళ్ళలో ప్రాణంపెట్టుకు బ్రతికే అక్కచెల్లెళ్ళు — అతనికి అదంతా ఆలోచించటానికి భయం వేసింది. రోజంతా వీధులు తిరిగి సాయంత్రానికి బీచ్‌కి చేరి కూర్చునేడు.

అతనికిప్పుడుకుక్కలంటే భయంలేదు. కుక్క అరుస్తుంది. కరచినా గాయం కనపడుతుంది. అరవకుండా గాయం కనిపించకుండా కరిచే కుక్కలవంటి మనుషుల సంగతో? ఆలోచించే డతను.

కనిపించే డాల్ఫిన్స్ నోస్ యెంత యదార్థమో రాజమౌళిగారు తనకి సహాయం చెయ్యరనేది అంతే యదార్థంగా గుర్తించగలిగేడు.

"ఏం చేయాలి" ప్రశ్నించుకున్నాడు. అతను కథలు చదివాడు. కొంచెమే ఐనప్పటికీ జీవితాన్నీ. అందులో చేదు నిజాల్ని చూసేడు.

తనలాంటి వాళ్ళందరూ ఏం చేస్తారు? సముద్రంలో దూకటమో, రైలుకింద పడటమో, వురితాడు బిగించుకోవడమో,

సంక్రాంతి, ఉగాది
తెలుగు
గ్రీటింగ్ కార్డుల సెట్
రు. 7.50

6 కార్డులు — ఎస్సార్టెడ్ సెట్
మనియార్డర్ లేదా పోస్టల్ ఆర్డర్ పంపితే బుక్ పోస్టులో పంపగలము. వి.పి.పి. లేదు. రిజిష్టర్డు పోస్టులో పంపగోరువారు అదనంగా రు. 2.50 పంపించితీరాలి.

Cards Crafts Classics
12-E Byramjung Bhadur Lane
Post Box No. 2421
Madras- 600 002

FREE FREE
తెల్ల మచ్చలు
"స్వేత్రమోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన మచ్చల రంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపుతాము వెంటనే వ్రాయండి.
INDIRA AYURVED Bhavan (4)
P O Katri Sarai (Gaya)

డా.పి వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, స్వప్నస్కలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స పోస్టుద్వారాకూడాచికిత్స గలదు.
హావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

విషంత్రాగి చావటమో చేస్తారు. ఖూనీ కోర్లుగా, దొంగలుగా, అడుక్కునేవాళ్ళుగానో మారతారు. కాని తనేం కావాలి? ఏంచేయాలి? తల పగిలిపోయేలా వుంది.

సముద్రం వైపోసారి చూసేడు. ఆ సముద్రపు హోరు అతనికి కొన్ని లక్షల గుండెల చప్పుళ్ళలా వినిపించింది.

లేచి నిల్చుని నడక సాగించేడు.

నడుస్తూ నడుస్తూ హఠాత్తుగా ఆగిపోయేడతను. మెదడులో మెరుపులాంటి ఆలోచన.


క్రిందకు చూసేడు.

అరిగిపోయినప్పటికీ కాళ్ళకున్న చెప్పులు యెంతో అర్థాన్ని చెప్పగలిగేయి. గబగబా ముందుకు నడచిపోయేడు. ★




శీతాకాలంలో తడిఆరిపోయిన చర్మానికి
చిరునవ్వుతో వీడ్కోలు-పాండ్స్ కోల్డ్ క్రీమ్

శీతాకాలపు చలి, సున్నితమైన మీ చర్మాన్ని బాధిస్తోందా? మీ పెదవులపై చిరునవ్వును ఆరిపోయేలా చేస్తోందా? చర్మం తడి ఆరిపోతోందా? అయితే చర్మాన్ని సంరక్షించుకోడానికి యిప్పుడు మీరు వాడాలి, ఆ తేమని ఆరిపోనియ్యకుండా చేసే, పోషణనిచ్చే సహజ రూపంలోని మా వెంను సమకూర్చే క్రీమ్, పాండ్స్ కోల్డ్ క్రీమ్. ముఖంపైన, మెడపైన, ముంజేతులు, కాళ్ళు అవసరమైన ఏ భాగానికైనా సరే రాయండి, పాండ్స్ కోల్డ్ క్రీమ్. ఇంక మిలమిలలాడే చర్మం మీదే.




ఇప్పుడు వీలైన
ట్యూబ్ ప్యాక్‌లో
కూడా
దొరుకుతోంది.

శీతాకాలంలో చర్మసంరక్షణకు సాటిలేనిది పాండ్స్

లింటాస్-PIL.CC.2-203 TEL